నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, ఫిబ్రవరి 19 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కె.వి. ఆదిత్యనగర్ ఓవర్ హెడ్, ఫీడర్, 11 కె.వి. మోతీ మహల్ ఫీడర్, 11 కె.వి.గోల్కొండ ఓవర్‌హెడ్ ఫీడర్ ప్రాంతాల్లో గురువారం సరఫరా నిలిపివేస్తున్నట్లు సీబీడీ ఏడీ తెలిపారు.

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు

ఎస్ ఏ కాలనీ, శాండ్స్ అండ్ పైడ్ కాలనీ, నదీమ్ కాలనీ,ఝాన్సీ నగర్ , సమ తా కాలనీ,ఆదిత్య నగర్, ఆడమ్స్ కాలనీ, రాహుల్ కాలనీ ఫేస్-2

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు

జమాలికుంట, అరుణ కాలనీ, నదీమ్ కాలనీ, కులీకుతుబ్షా నగర్, గ్రామర్ కాలనీ, సన హోటల్, బంజారి దర్వాజా, అటారా సిడి, గోల్కొండ పోలీస్‌స్టేషన్, పోలీస్ క్వార్టర్స్, బాలహిసార్, రిసాల బజార్, రేషంబాగ్,కటోర హౌస్, గెలాక్సీ థియేటర్ ఏరియా, అడ్డంస్ కాలనీ,రాహుల్ కాలనీ, మొహల్లా గంజ్, గోల్కొండ హాస్పిటల్ ప్రాంతాలు

రెడీమిక్స్ ఢీ.. కూలిన ట్రాన్స్‌ఫార్మర్

ట్రాన్స్‌ఫార్మర్ ను పరిశీలిస్తున్న కార్పోరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట : బాగ్‌అంబర్‌పేట డివిజన్ భరత్‌నగర్‌లో బుధవారం తెల్లవారు జామున గుర్తు తెలియని రెడీమిక్సి ఢీ కొనడంతో ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు రెండు స్తంభాలు విరిగిపడ్డాయి. భరత్‌నగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తెల్లవారు జామున రెండున్నర సమయంలో ఇది జరిగినట్లు స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులకు చెప్పడంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది కొన్ని ప్రాంతాలకు విద్యుత్ పునరుద్ధరించారు. మధ్యాహ్నం కూలిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతులకు తీసుకెళ్లారు. బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి ఘటన స్థలానికి చేరుకొని అధికారులను పిలిపించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్, తదితరులు

కాచిగూడ ఫిబ్రవరి 19 : పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్పేట్ నియోజకవర్గంలోని 47 పేద కుటుంబాలకు 1,00,116 చొప్పున 47,05,452 రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్, హిమాయత్ నగర్ తహసీల్దార్ సంధ్యారాణి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. మాజీ సీఎం కేసీఆర్ పాలనపై యావత్ ప్రజానీకం నీరాజనం పలుకుతున్నారని, తెలంగాణ పేదలకు సంక్షేమ పథకాలను అమలు అందజేయడంలో పొరుగు రాష్ట్రాల కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం చేయలేని సాహసాన్ని తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఉచితంగా అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేశ్ యాదవ్, హిమాయత్ నగర్ ఆర్ఐ మధు పాల్గొన్నారు.

మెహదీపట్నం ఫిబ్రవరి 19 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు.షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అందించారు. 225 షాదీ ముబారక్, 14 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండి నసురుద్దీన్, నాయకులు వజీ ఉజ్మా సిద్ధికి పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కును అందజేస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

శుభాకాంక్షలు..

అబిడ్స్, ఫిబ్రవరి 19 : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకే దక్కుతుందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్ దూత్ కొనియాడారు. తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దూత్ మాట్లాడుతూ 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ మహాత్మా గాంధీ కేసీఆర్ అని కొనియాడారు.

'ఉద్యమకారులకు గుర్తింపు ఉంటుంది'

మెహిదీపట్నం : తెలంగాణ జాగృతి జాతీయ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వరికుప్పల గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ఉద్యమకారులు, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, పార్టీ కోసం తమవంతు కృషి చేయాలని సూచించారు.

విద్యాశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి..

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సేనీల చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న స్కూల్ ఎడ్యూకేషన్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా కె.ఆర్. రాజ్ కుమార్, సెక్రటరీగా ఎండీ ఫక్రుద్దీన్ అహ్మద్

సుల్తాన్ బజార్ : విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగులు, సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం నూతనంగా ఏర్పాటైంది. ఫోరంలో అన్ని జిల్లాల ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ.. 34 మందితో కలిపి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాట్లు చేశారు. విద్యాశాఖ సెంట్రల్ యూనియన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా కె.ఆర్. రాజ్ కుమార్, సెక్రటరీగా ఎండీ ఫక్రుద్దీన్ పాటు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనికి ఎన్నికల అధికారిగా ఆ సంఘం సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి వ్యవహరించారు. టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ చేతుల మీదుగా నియమాక్ష పత్రాలు అందజేశారు.

జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కు స్కూల్ ఎడ్యూకేషన్ స్టేట్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంల్లో పూలబోకే అందించి సన్మానించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు కే.ఆర్. రాజ్ కుమార్, ఎండీ ఫక్రుద్దీన్లు మాట్లాడుతూ సెంట్రల్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ ఎం ముజీబ్ హుస్సేని తో పాటు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐటీఐ ప్రెసిడెంట్ సత్యనారాయణ. శ్రీలత, కౌసర్, అక్బర్ హుస్సేన్, జుబెర్, నుమాన్, అనిల్, పరమేశ్ దామోదర్, గౌస్, ఇస్మాయిల్, అమీర్, షుజా, కృష్ణ, ఇస్మాయిల్, షాబుద్దీన్, రాజు, రాజేశ్వర్, రవి పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులు వీరే..

టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంట్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా కే ఆర్. రాజ్ కుమార్, కార్యదర్శిగా ఎండీ ఫక్రుద్దీన్ అహ్మద్, అసోసియేట్ అధ్యక్షులు దేవేందర్ కుమార్, భరత్, ట్రెజరర్ పవన్ బాబు, ఉపాధ్యక్షులుగా ఎం. బ్లాస్కర్. ఆర్.అశోక్, కె. శ్రీనివాసులు, మొహమ్మద్ ముజాహీద్, ఈ. రాజేశ్వరి, సంయుక్త కార్యదర్శులుగా వేణుకుమార్. రమేష్. కె. సుదర్శన్, శ్రీనివాస బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీపాదరావు, ఆర్. శివ, కె. శ్రీనివాస్, శేఖర్, పబ్లిక్ సెక్రటరీలుగా దిలీప్ కుమార్ యాదవ్, తుషార్ క్రాంతి సర్కార్, పెర్రోస్ అహ్మద్, అరుణ్ జ్యోతి, కల్చరల్ సెక్రటరీలుగా ఎన్. శ్రీనివాస్, ఎస్. రాకేష్, యూ, వినయ్, సయ్యద్ అఖీలుద్దీన్, ఈసీ మెంబర్స్ ఎస్.బి. శ్రీనివాస్, పి.సుకేష్కుమార్, ఎక్జిజీల్లానీ, యోగేందర్ కుమార్. దుర్గాప్రసాద్, ఎన్నికయ్యారు. 2. రాజ్కుమార్. శివరాజ్. వి. ప్రశాంత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సన్మానం

అబిడ్స్ ఫిబ్రవరి 19: గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన టి.ఉమా మహేందర్‌ను ఆ పార్టీ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. సీనియర్ నాయకులు రమేశ్ లాల్ యాదవ్, వినోద్ సింగ్, జుగల్ కిశోర్ సోనీ, నటరాజ్ నాంధారి, దేవుకి నందన్ తదితరులు ఉమా మహేందర్‌ను ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు.

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన

నృత్యప్రదర్శన చేస్తున్న శ్రీవెంకటేశ్వర కూచిపూడి నృత్యకళాక్షేత్రం శిష్యబృందం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 19 : శ్రీ వెంకటేశ్వర కూచిపూడి నృత్య కళాక్షేత్రం (ఎస్‌వీకేఎన్‌కేకే)22వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో 50 శిష్యబృందంచే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యవక్తలుగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, పి.ఎల్. కృష్ణ , నాట్యకీర్తి చైర్‌పర్సన్, ప్రముఖ నాట్యగురువు కే మానస(రమాదేవి)ట్రెజరర్ లయన్ మాధవచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, పాతనగరం కాటెస్టెడ్ ఎమ్మెల్యే వెంకటేశ్, మీనాక్షి శ్రీనివాస్, జీయర్ స్వామి ఆస్థాన నాట్యాచార్యులు ఘంటసాల పవన్‌కుమార్, పి.ఎన్. మూర్తి విచ్చేశారు. నాట్యగురువు, నాట్యకీర్తి కే.మానస (రమాదేవి) నాట్యకళాకారిణులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.

సాంకేతికరంగంపై ఆసక్తి పెంచుకోవాలి

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విజయ్‌కుమార్, అభిరామకృష్ణ, మోహన్ కుమార్

కాచిగూడ : శాస్త్ర సాంకేతిక రంగాలపై యువతను ఆసక్తి పెంచేందుకు విద్యావేత్తలు కృషి చేయాలని హంపినాల్ అడ్వాన్స్డ్ గ్లోబల్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం మేనేజర్ విజయ్‌కుమార్ ఓగిరాల అన్నారు. భద్రుకా కళాశాల కామర్స్ అండ్ ఆర్ట్స్ ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కాచిగూడ కళాశాల ఆడిటోరియలో అకౌంటింగ్, ఫైనాన్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. పే కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జనరల్ అభిరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మోహన్ కుమార్, కన్వీనర్ నితీశ్ కడాకీయ, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. జానకీరామ్, డాక్టర్ పి.వెంకటయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

పారిశుధ్య సమస్య పరిష్కారానికి కృషి

గోల్నాక : అంబర్‌పేట డివిజన్‌లో స్థానికులను వేధిస్తోన్న పారిశుధ్య సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ తెలిపారు. సీపీఎల్ నుంచి మున్సిపల్ కాలనీ ఆకాశ్‌నగర్ వెళ్లే రహదారిలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోందన్న స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం సమస్య తీవ్రతను పరిశీలించారు. ఏఎంహెచ్‌వో హేమలతతో మాట్లాడి.. జేసీబీల సాయంతో వ్యర్థాలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు పాషా, శ్రీనివాస్, నరసింహ, స్థానిక నాయకులు మహమ్మద్, రఫీక్, సమీర్ పాల్గొన్నారు.

ముగ్గురు గంజాయి విక్రయదారుల అరెస్ట్

జియాగూడ , ఫిబ్రవరి 19 : అంతర్ జిల్లా ముగ్గురు గంజాయి విక్రయదారులను పట్టుకొని వారి వద్ద నుంచి 48 లక్షల విలువ చేసే 160 కిలోల గంజాయి, షిఫ్ట్ కారు, 3 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. టాస్క్ ఫోర్స్ సౌత్ వెస్ట్ జోన్ టీం, ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, కూల్సుంపురా సీఐ సునీల్, డీఐఎం. వర ప్రసాద్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా రాందాన్ తండాకు చెందిన గుగులోత్ హీరు ఆటో డ్రైవర్. వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన పురాణం రాజు (35) డ్రైవర్. సంగారెడ్డి ఉత్పల్లి దూదేకుల మాకబుల్ (46) వ్యవసాయం చేస్తుంటాడు. కాగా ..గుగులోత్ హీరు డబ్బులు సరిపోక గంజాయి విక్రాయిస్తున్నాడు. పెద్దపల్లి కి చెందిన నరేళ్ళ సతీశ్ తో కలిసి గంజాయి విక్రయాలు చేస్తున్నాడు. 2014 కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ పోలీసుస్టేషన్ లో వీరు తోపాటు మరో ఐదుగురు విక్రయదారులు అరెస్ట్ కూడా అయ్యారు. ఖమ్మం సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో 2019 గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డారు. అక్కడ హీరు వరంగల్ జనగాంకు చెంది న భద్రాచలం లో ఉంటున్న బలిజ శ్రీనివాస్ ను కలిశాడు . ఇతను కూడా గంజాయి విక్రేత. ఇరువురు కలిసి గంజాయి విక్రాయించడం మొదలు పెట్టారు. అయితే నష్టాలు రావడంతో శ్రీనివాస హీరు వద్ద పని చేస్తున్నాడు. శ్రీనివాస్ ఏర్పాటు చేసిన కారులో హీరు, రాజు లు భద్రాచలం వెళ్లి సుమా రు 160కిలోల గంజాయి ని హైదరాబా ద్‌కు తీసుకువస్తూ సంగారెడ్డి కి చెందిన మాకబుల్ ను కలిసి హైదరాబాద్ నుంచి పూణెకు తీసుకెళ్లాల్సి ఉన్నది. కాగా సమాచారం మేరకు పోలీస్‌లు హీరు, మాకబుల్, రాజులను పట్టుకున్నారు. వారి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

దేశంకోసం ఛత్రపతి శివాజీ పోరాటం

సుల్తాన్ బజార్, ఫిబ్రవరి 19 :: ఛత్రపతి శివాజీ మహారాజ్‌జయంతి ఉత్సవ వేడుకల్ని మరాఠా నవయువక్ మండల్, తెలంగాణ మరాఠా మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం అప్జల్‌గంజ్‌లోని శివాజీ వంతెన మీద ఉన్న ఛత్రపతి విగ్రహానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. వేదికపై కృత్రిమ అవయవ పరికరాలు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. యోగ పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. బేగంబజార్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ భాజపా పక్ష నేత గొంటి శంకర్ యాదవ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. పురానాపూల్ దర్వాజా నుండి ప్రారంభమైన శోభాయాత్ర గాంధీ విగ్రహం, జుమ్మే రాత్ బజార్, బేగంబజార్ ఛత్రి, భర్తన్ బజార్, సిద్ది అంబర్ బజార్, గౌలిగూడ, అప్జల్గంజ్ మీదుగా శివాజీ వంతెన మీద ఉన్న శివాజీ విగ్రహం వరకు చేరుకుంది. శోభాయాత్ర ఆశాంతం అన్ని మార్గాలలో మరాఠా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారాల సంఘాలు ఏర్పాటు చేశారు. జాంబాగ్లోని వివి వివేక్ వర్ధిని పాఠశాల విద్యార్థినులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని అలరించాయి. శోభాయాత్రలో శివాజీ, జిజియాభాయి వేషధారణలు ఆకట్టుకున్నాయి ఇమ్లిబన్ పార్కు వద్ద ఉచిత దంత వైద్య శిబిరంను ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. అవసరమైన రోగులకు మందులను పంపిణీ చేశారు, కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు మదన్ జాదవ్, గజానంద్, దేశ్ పాండే, ప్రకాశ్ పాటిల్, దిలీప్ కుమార్ జగతాప్, అరుణ షిండే, రజిని మోహితే, విద్యాషిండే, చంద్రకళ గైక్వాడ్, సుధా బిరాదర్, భాస్కర్, సంజయ్, గోపాల్ జగతాప్, వినయ్, సచిన్ పాల్గొన్నారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

అబిడ్స్, ఫిబ్రవరి 19 : ఛత్రపతి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో బజరంగ్‌సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్, పవన్ కుమార్ , గుఫానగర్‌లో పవన్, ధన్‌రాజ్, కిరణ్, టిల్లు కృష్ణ, బస్తీ నాయకులు రామకృష్ణ, మనోహర్ గైక్వాడ్, శ్రీశైలం పాల్గొన్నారు.



శివాజీ వంతెనపై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

చార్మినార్, ఫిబ్రవరి 19 : మరట్వాడ యోధుడు ఛత్రపతి శివాజీ జయంతిని పాతనగరంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పువ్వులు సమర్పించి ర్యాలీ నిర్వహించారు. ఎంజీబీఎస్ సమీపంలో ఉన్న శివాజీ పార్క్ వరకు ర్యాలీ కొనసాగించారు. బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. శివాజీ చూపిన పోరాటపటిమ ప్రతి ఒక్కరికీ మార గ్రిద్దేశకత్వం చూపిస్తుందని తెలిపారు. ఆయన చూపిన మార్గం విజయాన్ని సాధించేందుకుఉపయోగించుకోవాలని తెలిపారు.

కాచిగూడ, ఫిబ్రవరి 19: దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ఛత్రపతి శివాజీ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధాత్రి కె.నాగేందర్ బాబ్జి అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా బుధవారం బబ్లు సింగ్ ఆధ్వర్యంలో శివాజీ నగర్ లో ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శేషు పేరీ, అంటో పాల్గొన్నారు

గోల్నాక : ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం గోల్నాక డివిజన్ బీజేవైఎం ఆధ్వర్యంలో జైస్వాల్ గార్డెన్‌లో కార్యక్రమానికి బీజేపీ నాయకులు డాక్టర్ ఎన్.గౌతంరావు, కృష్ణాగౌడ్, ఏడెల్లి అజయ్ కుమార్, శ్యాం రాజ్ హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సింగ్ యాదవ్, మూల రవీందర్‌గౌడ్, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

అంబర్‌పేట డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో పటేల్ నగర్ చౌరస్తాలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ యువమోరా ప్రధాన కార్యదర్శి యశ్వత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి జయంతి వేడుకలకు మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ హాజరై.. శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మెహదీపట్నం : శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ డివిజన్లోని ప్రశాంత్ నగర్ ఫేస్-2 లో శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉచిత ఆక్యూపంచర్ నేచురోపతి శిబిరం

నేచురోపతి వైద్యవిధానం వివరాలు తెలుపుతున్న వైద్యురాలు

అబిడ్స్/ కార్వాన్ : సీతారాంబాగ్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో కాస్మిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆక్యూపంచర్ నేచురోపతి వారి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. హెచ్ఎం రీనాసింగ్ అధ్యక్షతన జరిగిన శిబిరానికి విచ్చేసిన వైద్యులు హీలర్స్ ఆక్యూపంచర్, న్యూరోపతి, అల్లోపతి వైద్య విధానం, తేడాను వివరించారు. మందులు వాడకుండా ప్రెషర్ పాయింట్స్ ద్వారా బీపీ, షుగర్, థైరాయిడ్, ఆర్థరైటిస్, న్యూరాలజికల్, గ్యాస్ట్రిక్‌కు చికిత్స ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అన్నారు. సమతుల్య ఆహారం, వ్యాయామం ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఆక్యూపంచర్ హీలర్స్ నరేందర్, జ్ఞాన ప్ర సూన, సుచరిత, భాస్కర్, శ్రీలత, సోనం వెంకట్, ధీరజ్, రామలక్ష్మి, ఉదయ్, లక్ష్మీ ప్రసన్న, శ్రీనివాస్, రేణుక, ఐశ్వర్య, శ్రావణి, ప్రతిమ, ప్రసన్నలక్ష్మి, రజని పాల్గొన్నారు.

అబిడ్స్ : గోషామహల్ డివిజన్ పరిధిలోని జిన్సీచౌరాహిలోని రిషిత్ డయాగ్నస్టిక్ పాలిక్లినిక్‌లో డాక్టర్ ఎం.వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో వందేమాతరం బాల్ వాటిక హైస్కూల్ కమల నిలయంలో చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వారికి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

టీఎన్జీవో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్స్ ఆఫీసర్ యూనిట్ నూతన నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు విక్రమ్ కుమార్ కురాడి శ్రీనివాస్లను సన్మానిస్తున్న చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్స్ యూనిట్ నూతన కార్యవర్గం

సుల్తాన్ బజార్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కృషి చేస్తుందని జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు విక్రమ్ కుమార్,కురాడి శ్రీనివాస్లు పేర్కొన్నారు. బుధవారం టీఎన్జీవో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి వైదిక్ శస్త్ర నిర్వహించారు. యూనిట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనది అని ఎన్నికల అధికారి అన్నారు. చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ యూనిట్ నూతన కార్యవర్గ వివరాలను వెల్లడించారు యూనిట్ అధ్యక్షుడిగా వరకల ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షురాలుగా ఎస్ .నాగలక్ష్మి, కార్యదర్శిగా వినోద్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా జీ మత్స్యగిరి, కోశాధికారిగా ఎం.హెచ్ భాస్కర్, కార్యనిర్వహణ కార్యదర్శిగా ఏం స్వప్న, ప్రచార కార్యదర్శిగా నవీన్ శెట్టి, కార్యవర్గ సభ్యులుగా ఏ వనిత, పి అలేఖ్య లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన వివరించారు. నూతనంగా ఎన్నికైన యూనిట్ మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. అనంతరం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ యూనిట్ నూతన కార్యవర్గానికి వారు నియామక పత్రాలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. నూతన యూనిట్ కార్యవర్గం వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె ఆర్ రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజ్, మాజీ కార్యదర్శి ప్రభాకర్, పీఆర్వో మొహమ్మద్ వహీద్ పాల్గొన్నారు.